


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

బుధవారం | 16 జులై 2025

పేజీలు 8


# పోలీసుల దెబ్బ,, ఆకతాయిల అబ్బ..

◆ సోషల్ మీడియా పోకిరి పోస్టులకు ఖాకిలా ట్రీట్మెంట్,,,

◆ అసభ్యకర పోస్టులపై కేసుల నమోదు,,,

◆ అరెస్టులు, రిమాండ్ కు తరలింపులు

◆ హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్న అధికారులు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** చేతిలో ఫోన్ ఉంది, మనం ఎక్కడో ఉంటాం, ఎవరు ఏమి చేయలేరు అనుకోని సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతూ ఉన్న వారికి పోలీసులు షాక్ ట్రీట్మెంట్ ఇస్తున్నారు. అభ్యంతర పోస్టులపై ఫిర్యాదులు అందిన వెంటనే చర్యలు తీసుకుంటూ ఆకతాయిలు ఎక్కడ దాక్కున్న వలవేసి పట్టుకొని మరి కటకటాల పాలు చేస్తున్నారు. ఎవరి ప్రోత్భలముతోనో లేక సొంత పైత్యమో లేక వ్యక్తులపై కోపము లేక ఇతర కారణాలు తెలియదు కానీ ఇటీవల సోషల్ మీడియాలో హద్దు మీరుతున్న ఆకతాయిలపై పోలీసులు పంజా విసురుతున్నారు. ఇటీవలకాలంలో సోషల్ మీడియా ను ఉపయోగించుకొని అనేకమంది చాలామంది వ్యక్తులపై వారి కుటుంబాలపై ఇబ్బందికర వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెట్టడం ఎక్కువైంది. అయితే ప్రస్తుతం అలాంటి ఆకతాయిలకు పోలీసులు ఇస్తున్న ట్రీట్మెంట్ ప్రతి ఒక్కరికి గుణపాఠం మారే అవకాశం ఉంది. సమాచార విస్తరణ కోసం వినియోగించవలసిన సోషల్ మీడియాను వ్యక్తిగత స్వార్థాల కోసం కొందరి చేతుల్లో చాలామంది పావులుగా తయారై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. అన్నమయ్య జిల్లాలో చాలామంది ఇలా సోషల్ మీడియాని వాడుకొని అభ్యంతరకర పోస్టులపై ఎక్కడికక్కడ కేసులు నమోదు చేస్తూ పోలీసులు సోషల్ మీడియాలో ఉన్న ఆకతాయిలకు అబ్బా అనిపించేలా చర్యలు తీర్చుకుంటున్నారు. ఇప్పటికే సోషల్ మీడియాలో అభ్యంతరకర వ్యాఖ్యలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యాఖ్యలు, ఇతర విషయాలపై పోలీసులు స్పష్టంగా ఆదేశాలు ఇస్తున్న హద్దు మేలుతున్న సోషల్ మీడియాలోని కొందరు ఆకతాయిలకు మాత్రం బుద్ధి

మిగతా 2లో

# ఇక్కడ ఉచితం.. అక్కడే దించేతాం



## టిప్పరు లక్ష రూపాయలు

- ఖర్చులు రూ.40 వేలు
- ఆదాయం అరవై వేలు
- చెన్నయ్‌లో నిర్మాణాలకు రాజంపేట ఇసుక
- ఇసుకాసురులుగా రూపాంతరం చెందిన రాజకీయ నాయకులు,
- ఇసుకరూపేణా లెక్కే లెక్క,,
- నగిరిలో పట్టుబడ్డ రాజంపేట ఇసుక,,,
- దొంగలెవరూ... దోచేదెవరు?



గత ప్రభుత్వంలో ఇసుక సామాన్యునికి అందరిని ద్రాక్షాలా మారిందని, కూటమి ప్రభుత్వం రాగానే ఉచిత ఇసుక పథకం అని చెప్పి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం అందరికీ ఇసుక అందుబాటులోకి తేవాలని ఉద్దేశాన్ని రాజకీయ ముసుగులో కొందరు ఇసుకాసురులు ఇష్టారాజు దోపిడీకి తెరలేపారు. ఏకంగా ఇతర రాష్ట్రాలకు

మిగతా 2లో

# రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్.యు.బి) సురక్షితమేనా..?

- రెండు వాహనాలు వెళ్లే రహదారి అని ప్రకటన
- అండర్ బ్రిడ్జి లోపల అప్పుడే పగులు రావడం
- చిన్న వర్షం పడితే చెరువును తలపిస్తున్న దృశ్యం
- సుమారు రూపాయలు కోటికి పైగా వెచ్చించి నిర్మిస్తున్న అండర్ బ్రిడ్జి
- పూర్తి అయిన ప్రజల అవసరాలకు ఉపయోగపడునా..

2లో



# మిట్స్ కళాశాలకు మరో మణిహారం



- ప్రతిష్టాత్మక డీమ్డ్-టు-బి యూనివర్సిటీ హోదా
- కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి హర్షం
- సంబరాలు చేసుకున్న అధ్యాపకులు మరియు విద్యార్థులు



**కురబలకోట,మేజర్ న్యూస్ :** సాంకేతిక విద్యలో నూతన ఒరవడిని సృష్టిస్తూ విద్యానైపుణ్యం మరియు ఆవిష్కరణలకు నిబద్ధతకు పేరుగాంచిన ప్రతిష్టాత్మక సంస్థ అయిన మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాలకు),భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ (ఎం.ఓ.ఈ) 1956 యూజీసీ చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం డీమ్డ్ టుబి

మిగతా 2లో



## రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్.యు.బి) సురక్షితమేనా..?

**నందలూరు, మేజర్ న్యూస్:** మండల రైల్వే కేంద్రం లో రైల్వే అధికారులు ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ నిర్మిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జి సురక్షితమేనా అని స్థానిక ప్రజలు అంటున్నారు. సుమారు రూపాయలు కోటికి పైగా వెచ్చించి నిర్మిస్తున్న ఈ అండర్ మొదటి నుండి అనుమానులు వ్యక్తం చేస్తున్న వారిని రైల్వే బ్రిడ్జి పర్యవేక్షణ అధికారులు ఏటువంటి సమాధానం ఇవ్వలేదు అని అంటున్నారు. వివారాలోనికి వెళ్తే....

రెండు భారీ వాహనాలు వెళ్లే రహదారి అని ప్రకటన..

మండలం మీదుగా ప్రతి రోజూ సుమారుగా పదుల సంఖ్యలో ప్యాసింజర్ రైలు మరియు ట్రాన్స్పోర్ట్ (గూడ్స్ ) రైలు అనునిత్యం తిరుగుతూ ఉంటాయి. అందువల్ల ప్రజలు నాగిరెడ్డి పల్లి, పాటూరు ప్రాంత ప్రజలు గేటు దాటుకొని రావాలంటే చాలా కష్టంగా ఉండేది. అందువల్ల అప్పట్లో ఒక చిన్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించారు. అది చిన్న వర్షం పడిన నీటితో నిండి ప్రజలు కష్టాలు అన్ని ఇన్ని కావు. అందువల్ల దానికి బదులుగా రైల్వే అధికారులు పెద్ద ప్రాజెక్ట్ తెచ్చి ప్రత్నాయంగా మరొక భారీ బ్రిడ్జి నిర్మించారు.అది రెండు భారీ వాహనాలు ఒకే సారి ప్రక్క ప్రక్క వెళ్ళే విధంగా ఉండేలా నిర్మిస్తామని చెప్పారు . అది ఇప్పుడు ఒక వాహనం వెళ్ళడం కష్టంగా ఉందని ప్రజలు అంటున్నారు.

**అండర్ బ్రిడ్జి లోపల అప్పుడే పగులు రావడం**

పనులు పూర్తి కాకముందే అండర్ బ్రిడ్జి లోపల అప్పుడే పగులు రావడంతో ప్రజలు భయాందోళనలు మొదలుయిన్నాయి. అరవపల్లి నుండి నాగిరెడ్డి పల్లి మధ్య ఉన్న 8 లైన్లు ఉన్నాయి. రైల్వే కాంట్రాక్టర్ నిర్మిస్తున్న భారీ బ్రిడ్జి బయట సిమెంటు అంచులను లోపలికి జె. సి.బి. ద్వారా నెట్టడం చేశారు. అప్పుడు ఆ బ్రిడ్జి లోపల పగులు ఏర్పడాయి. వాటికి సిమెంటు పూసి కవర్ చేశారని స్థానికులు చెబుతున్నారు. అధికారులు పూర్తి స్థాయిలో పనులు పర్యవేక్షణ చేయడం లేదని విమర్శిస్తున్నారు.

**చిన్న వర్షం పడితే చెరువును తలపిస్తున్న దృశ్యం**

వాహనదారులు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన ఈ అండర్ బ్రిడ్జి లోపల చిన్న వర్షం పడిన నీటితో చెరువును తలపిస్తుంది. ఆ నీరు పోవాలంటే ఒక వారం నుండి పది రోజుల పడుతుంది అని స్థానికులు చెబుతున్నారు. చిన్న వర్షం పడిన కష్టాలు అన్ని ఇన్ని కావు అని, ఇటువంటి పరిస్థితి ఏమిటో అర్థం కాదు అని విమర్శిస్తున్నారు.

**సుమారు రూపాయలు కోటికి పైగా వెచ్చించి నిర్మిస్తున్న అండర్ బ్రిడ్జి**

ఈ అండర్ బ్రిడ్జి సుమారు రూపాయలు కోటికి పైగా వెచ్చించి నిర్మిస్తున్న వాటికి తగ్గిన సౌకర్యాలు కల్పనలో విఫలమైన్నారు అని ప్రజలు తెలిపారు. దీనిపై సంభందించిన అధికారులు పర్యవేక్షించడం లేదని ఆవేదన చెందుతున్నారు.

**పూర్తి అయిన ప్రజల అవసరాలకు ఉపయోగపడున్నా..**

ప్రస్తుతం ఈ అండర్ బ్రిడ్జి పనులు ఇంకా పూర్తి కాలేదు . ఒకపక్క సంగం పనులు చేసి , మరోపక్క ఇపుడే పనులు మొదలు పెట్టారు. కొంచం గుంత తెస్తే చాలు నీటి తో మునిగి ఉన్న ప్రాంతం. పనులు పూర్తి అయిన తర్వాత దీనిని ఎలా ఉపయోగిస్తారో .. ఇది ప్రారంభం ఐత గేటు పూర్తిగా మూసివేయడం జరుగుతుంది అని రైల్వే అధికారులు ఇప్పటికే తెలిపారు. మరి ఈ అండర్ బ్రిడ్జి నిర్మాణం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందా.. లేక ఇబ్బందులు తప్పవా.. రైల్వే అధికారులు సమాధానం చెప్పాలి అని ప్రజలు కోరుకుంటున్నారు. వేచి చూడాలి రైల్వే అధికారులు ఎలా స్పందిస్తారో....?

# ఇక్కడ ఉచితం,,అక్కడకి దించేతాం,,,

**(మొదటి పేజీ తరువాయి)ఇక్కడి నుండి ఇసుకను తరలిస్తూ టిప్పర్లతో లక్ష రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. రెండు రోజుల క్రితం అక్రమంగా తమిళనాడుకు తరలిస్తున్న ఇసుకను నగిరి పోలీసులు అడ్డుకొని కేసులు నమోదు చేయడంతో రాజకీయ ముసుగులో ఉన్న రాజంపేట ఇసుక బాగోతం బట్టబయలు అయింది.**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఇక్కడేమో ఉచితం, అక్కడ మాత్రం లక్షకు అమ్ముతాం అంటూ రాజంపేట పరిసర ప్రాంతాలలో ఇసుక టెండర్లను స్వాధీనం చేసుకున్న నాయకులు ఇష్టారాజ్యంగా ఇతర రాష్ట్రాలకు ఇసుకను అక్రమ రవాణా చేసి కోట్లకు పడగలెత్తుతున్నారు. రెండు రోజుల క్రితం నగరి సమీపంలో రాజంపేట నుండి తమిళనాడుకు తరలిస్తున్న అక్రమ ఇసుక రవాణాను నగిరి పోలీసులు అడ్డుకొని ఏడు టిప్పర్లను సీజ్ చేసి పలువురుపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన సమాచారం మేరకు ఒక్కొక్క టిప్పర్ పై 60 వేల రూపాయల ఆదాయం ఉంటుంది అంటే మరి దోపిడీ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇసుక ఉచితం అనే పథకం పెట్టడం ద్వారా ప్రజలకు అందుబాటులో ఇసుకను ఉంచాలని ప్రభుత్వం ఆలోచిస్తే, ప్రభుత్వ ఆలోచనలకు తలదన్నేలా ఇతర రాష్ట్రాలకు ఆంధ్ర ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకుని ఇక్కడ రాజకీయాలు కొనసాగించేలా అక్రమ మార్గాన్ని ఎంచుకున్న నాయకులు ప్రతిరోజు వందల సంఖ్యలో భారీ టిప్పర్లకు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రీచ్ నుండే యంత్రాలతో తవ్వి ఇసుకల అక్రమ మార్గంలో దోచుకు వెళ్తున్నారు.

**రాజంపేట నుండి తమిళనాడుకు,,**

రాజంపేట నుండి తమిళనాడుకు అక్రమ మార్గంలో ఇసుక తరలిపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఇప్పటికే వేల ట్రిప్పు లను ఇలా అడ్డదారిలో తరలించక పోయారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి రాజంపేట సమీపంలో పెనగలూరు మండలంలోఉన్న రీచ్లలోను, అలాగే బాలరాజు పల్లి వద్ద ఉన్న రీచ్ లలోను ఇసుకను టిప్పర్లు ద్వారా రోజు రవాణా కొనసాగిస్తున్నారు. అయితే నగరిలో దొరికిన టిప్పర్లు మాత్రం రాజంపేట నుండి అని చెబుతుండడం చూస్తుంటే మరి రాజంపేట పరిసర ప్రాంతాలలో ఉన్న ఇసుకరీచులలో ఎలాంటి పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ అధికారులను బాగానే మాయ చేసిన ఇసుక అక్రమ రవాణా దారులు పాపం ఇతర జిల్లాలు రాష్ట్రాల వారిని ప్రసన్నం చేసుకోవడంలో విఫలం అవడం తో అసలు గుట్టు బట్టబయలు అయింది.

**ఈ అక్రమ రవాణా మొదలెక్కడబ్బా?**

రాజంపేట నుండి ఇసుక అక్రమ రవాణా మొదలవుతుంది అంటే మనకు టక్కున గుర్తొచ్చేది పెనగలూరు మండలంలోని ఇసుక రీచ్ లు. అలాగే బాలరాజు పల్లి లోని ఇసుక రీచ్ లు. మరి రాజంపేట నుండి తమిళనాడు రాష్ట్రానికి ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే ఇక్కడ అధికారులు ఏం చేస్తున్నారు అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ ప్రశ్నగా మారింది. గతంలో ఒక మండల స్థాయి నాయకుడు తాము అన్నమయ్య జిల్లాలోని ఉన్నతాధికారులను మేనేజ్ చేసాం. విలేకరులు కూడా మీకు కావాల్సింది మీరు తీసుకోండి, ఒకవేళ మీరు ఏమైనా రాసిన, చేసిన మాపై ఎవరూ చర్యలు తీసుకోలేరని చెప్పిన సంఘటనలను గుర్తుకు తెచ్చుకుంటే మరి రాజంపేట ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణాకు అధికారులు అడ్డుకట్ట వేయలేరనే అంశం స్పష్టంగా అర్థం అవుతుంది. ఎందుకంటే ఇసుక రీచ్ ల నుండి ఇసుకను డంపింగ్ యార్డ్ కి తరలించి అక్కడి నుండి రవాణా చేయాలి అని నిబంధన ఉంది. అయితే ఎక్కడా కూడా ఈ నిబంధన పాటించకపోయినా సంబంధిత మండల అధికారులు కానీ, మైనింగ్ అధికారులు కానీ, ఇతర ఉన్నదా అధికారులు కానీ మాత్రం పట్టించుకోకుండా అక్రమ రవాణా దారులకు సంపూర్ణ సహకారం అందిస్తుండడంతో ప్రస్తుతం ఉచిత ఇసుక రాష్ట్రాలు దాటుతుంది. రాజంపేట నుండి ఒక టిప్పర్ 15 వేల రూపాయలు తీసుకొని అప్పగిస్తే అవతల వ్యక్తి నగిరి వరకు చేర్చి 40 వేల రూపాయలు తీసుకుంటారని, అక్కడి నుండి తమిళనాడుకు తరలిస్తే తమకు 60 వేలు లాభం వస్తుందని సదరు అక్రమ రవాణా దారులు చెబుతున్నారంటే మరి ఇసుక దందా, మాఫియా చేతుల్లో మొదలై రాజకీయ నాయకుల రూపంలో కోట్లను కొల్లగొడుతున్న అక్రమ రవాణా దారులు ఎవరు ఇట్టే అర్థమవుతుంది. మరి ఈ ఇసుకానందం తో ఇసుకను అమ్ముకుని సొమ్ము చేసుకుంటూ అధికారులను లొంగ తీసుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వ ఉచిత ఇసుక పథకాన్ని దొంగల దక్కుతున్న ఇంటి దొంగలపై ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుంటారో లేక షరా మామూలే అని నిబంధనలను పట్టించుకోకపోయినా చూసి చూడనట్లు వ్యవహరిస్తారో వేచి చూడాలి.

అలాగే వీరబల్లి మండలంలో ఇసుక పేరుతో వసూళ్ల పర్వం నిరాడంబరంగా, నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతోంది. వీరబల్లి మండలంలోని పలు ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు,అక్రమ రవాణా అర్ధరాత్రి నుంచే ప్రారంభమవుతున్నాయి. పర్మిషన్ ఉన్నా లేకపోయినా అక్రమ రవాణా అధికారులకు తెలిసే కొనసాగుతోంది. పర్మిషన్ ఒకటే ఉన్నా అనేక ట్రాక్టర్లు రావడం, బహిరంగంగా రవాణా సాగించడం చూస్తుంటే మండలంలో నిబంధనలు అనేది కానరావడం లేదు. అడిగిన వారికి అడిగినంత ముట్టజెప్పి అధికారుల కన్నుగప్పి ఇసుక తరలిస్తున్న ఈ అక్రమ రవాణా పై స్థానిక రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి కోసం ఇసుక అవసరమే, కానీ ఆ ఇసుక దందా దొంగలబాటలో మలచడం మాఫియా రాజ్యం నడిపించడమేనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వికాసం అనే పేరుతో రైతులు ప్రాంతాల్లోని నదుల నుంచి ఇసుక తరలిస్తున్న వాహన దారులు, దందాదారులు అధికారుల పర్మిషన్లను ఒకసారి చూపించి పది సార్లు దోపిడీ చేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై ఎవ్వరూ స్పందించకపోవడం, పైగా కొందరు అధికారులు ఈ వ్యవస్థకు భాగస్వాములవుతున్నారన్న అనుమానాలు మరింత బలంగా వినిపిస్తున్నాయి. ఒక్కొక్కరికి ఒక్కో రేట్ కట్టి ట్రాక్టర్లు వెళ్లడం ఎంతవరకు సమంజసం అని, రైతులు హక్కులను తొక్కే ఈ అక్రమ వ్యవస్థను వెంటనే అరికట్టాలని ప్రజలు ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు. అభివృద్ధి ముసుగులో ఇసుక దోపిడీ కాదు, నిబంధనల మేరకు, పర్యావరణాన్ని, హక్కులను గౌరవించే విధంగా ఇసుక వినియోగం జరగాలంటూ స్థానిక ప్రజలు స్పష్టమైన సందేశాన్ని ఇస్తున్నారు. ఒక పర్మిషన్తో పదుల ట్రాక్టర్లు రావడం, అధికారుల మౌనము, ప్రజల ఆవేదనను ఇవన్నీ కలిపి చూస్తే ఇది వికాసం కాదు, వినాశనం అని చెప్పక తప్పదు.



## మిట్స్ కళాశాలకు మరో మణిహారం

**(మొదటి పేజీ తరువాయి)**యూనివర్సిటీగా అధికారికంగా ప్రకటించిందని కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్యా స్వయంప్రతిపత్తి,ప్రపంచ సహకారాలు,ఇంటర్ డిసిప్లినరీ పరిశోధన మరియు ఫలితాల ఆధారిత విద్య వైపు సంస్థ ప్రయాణంలో ఈ ముఖ్యమైన గుర్తింపు ఒక ప్రధాన మైలురాయిని సాధించినట్లు ఆయన అన్నారు.ఈ కొత్త హోదాతో,మిట్స్ మెరుగైన విద్యా కార్యక్రమాలను అందించడానికి,అంతర్జాతీయ సంబంధాలను ఏర్పాటు చేయడానికి,ఆవిష్కరణ సృష్టించడానికి సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.ఈ గుర్తింపు మా అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు మరియు దార్శనిక నిర్వహణ యొక్క నిరంతర ప్రయత్నాలకు నిదర్శనమని, ఉన్నత విద్య మరియు పరిశోధనలలో మిట్స్ కళాశాలను ప్రపంచ ప్రమాణాలకు పెంచడానికి ఇది ఒక మంచి అవకాశమని ఆయన అన్నారు.అంతర్జాతీయ సెమినార్లు,అంతర్జాతీయ యూనివర్సిటీలతో అవగాహన ఒప్పందాలు, విదేశీ విద్యార్థులు సైతం ఇక్కడ అభ్యసించడం, విద్యార్థుల నూతన ఆవిష్కరణలు కళాశాల కీర్తి ప్రతిష్టలను పెంచాయన్నారు.అధ్యాపకులు సైతం నిరంతరం శ్రమిస్తూ కళాశాల అభ్యున్నతికి దోహదపడుతున్నారన్నారు. ప్రపంచస్థాయి అభ్యాస వాతావరణాన్ని అందించడం, పరిశ్రమలకు సిద్ధంగా ఉన్న గ్రాడ్యుయేట్లను అభివృద్ధి చేయడం,జాతీయ మరియు ప్రపంచ అభివృద్ధి లక్ష్యాలకు గణనీయంగా దోహదపడటం పట్ల కళాశాల ఎల్లప్పుడు దోహదపడుతుందని ఆయన అన్నారు.భారతదేశంలో ఉన్నత విద్య యొక్క భవిష్యత్తును రూపొందించడానికి అంకితమైన డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయంగా కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది అని, ప్రపంచ స్థాయీ విద్యను విద్యార్థులకు అందించడం మే మా ముఖ్య ఉదేశ్యమని,ఈ హోదాకు సకరించిన విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తామని ఆయన స్పష్టం చేశారు.



## పోలీసుల దెబ్బ,, ఆకతాయిల అబ్బ..

**(మొదటి పేజీ తరువాయి)**వచ్చేలా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల కాలంలో సుండుపల్లి, రాజంపేట, రాయచోటి ఇలా చాలా ప్రాంతాలలో కొందరిపై అభ్యంతర పోస్టులు పెట్టారని సాక్షాలతో ఫిర్యాదులు రావడం, కోర్టు ఆదేశాలతో వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం చకచగా జరిగిపోతున్నాయి. అందుకే సోషల్ మీడియా అడ్డాగా రెచ్చిపోతున్న ఆకతాయి ముఠాకు అతి త్వరలోనే ముక్కుతాడు వేసేలా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. మొత్తానికి పోలీసులు దెబ్బకు ఆకతాయిలు అబ్బా అంటున్నారు.



## ఆధారం లేని వృద్ధ దంపతులను ఆదుకోండి

**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా, పీలేరు పట్టణం నెహ్రూ బజార్ వీధి ,మదనపల్లి రోడ్డులో ఉండు షైక్ లతీఫ్ సాహెబ్(88),భార్య మహమ్మదు న్నీసా (78) కొంత కాలం పీలేరు లోని వృద్ధాశ్రమం లో ఉన్నారు, అక్కడా పరిస్థితులు సరిలేఖ, కూలిపోయిన తమ గుడిసె దగ్గర టెంకాయ పట్టాలు పందిరి క్రింద ప్రస్తుతం జీవనాన్ని కొనసాగిస్తున్నారు , ఈ ఎండలకు,వానలకు తడుస్తూ ఇబ్బంది పడుతున్నారు, చుట్టుపక్కల వారిసహాయం తో ప్రభుత్వ అధికారులను ఎన్ని సార్లు కలిసిన ప్రయోజనం లేదు .దాతలు ఎవరు అన్న ముందుకు వచ్చి తమకు తోచిన ఆర్థిక సహాయం చేస్తారు అని ఈ వృద్ధ దంపతులు వెయ్యి కనులతో ఎదురు చూస్తున్నారు ,దాతలు మీకు తోచిన ఆర్థిక సహాయం చేసి ఈ వృద్ధ దంపతును ఆదుకుంటారు  మీకు తోచిన ఆర్థిక సహాయాన్ని క్రింది నంబర్స్‌కు పంపవచ్చు.ఫోన్‌పే 7093915373 గూగుల్ పే 9948684292. మీరు పంపే ప్రతి రూపాయి ఎటువంటి ఆధారం లేని ఈ వృద్ధదంపతులకు ఎంతో సహాయపడుతుంది అని కోరుకుంటున్నారు.

## పెరిగిన మల్లయ్య హుండీ ఆదాయం



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్య కొండలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ మూడు మాసాల హుండీ లెక్కింపు ద్వారా రూ 5,23,275 లక్షలు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముని రాజా, రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట తెలిపారు. మంగళవారం ఉదయం మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, ఉత్తమ రెడ్డి, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు , అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించి అనంతరం టిడిపి నాయకులు, భక్తులు సుచిశుభ్రతతో ఆలయ ప్రధాన హుండీ లెక్కింపు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లయ్య కొండ మల్లికార్జున స్వామి ఆదాయం పెరగడం హర్షనీయమని భవిష్యత్తులో భక్తుల సౌకర్యార్థం తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధమ్మ, టిడిపి మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, రామచంద్రారెడ్డి, కాలా నారాయణ, బాలకృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, నరసింహులు, ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భాజపా నూతన అధ్యక్షుడిని కలిసిన ఓసూరి కిరణ్ కుమార్



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఇటీవల భారతీయ జనతా పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పివిఎన్ మాధవ్ ని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఓసూరి కిరణ్ కుమార్ మంగళవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాధవ్ రాయలసీమ ప్రాంతంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారన్నారు.పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని రాయలసీమ ప్రాంతంలో రైతాంగానికి అవసరమైన సాగునీటి ప్రాజెక్టులు,రైతు అనుబంధ పరిశ్రమల స్థాపన మరియు టమాటో పల్ప్ ఇండస్ట్రీ తదితర విషయాలపైన దృష్టి సారించే విధంగా సమగ్ర ప్రణాళికలు తయారు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషిచేయాలని కోరడం జరిగిందన్నారు.అలాగే ఎన్డీయే ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారన్నారు.అనంతరం ఓసూరి కిరణ్ కుమార్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి మాధవ్ వన్నె తీసుకొస్తారన్నారు.ఆయన సారధ్యంలో పార్టీ మరింత బలంగా తయారవుతోందన్నారు.2029 ఎన్నికలకు ఏపీ,తెలంగాణలో ప్రాంతీయ పార్టీలకు ధీటుగా ఎదగడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**- ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్**



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు ఏఐటీయూసీ కార్యాలయంలో గంగాధర్ విలేకరులతో మాట్లాడుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విజయవాడలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ మహా ధర్నాలో రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరుకావడానికి విజయవాడ ప్రాంతానికి చేరుకోవడం జరిగింది కానీ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల్ని అక్రమంగా నిర్బంధించి అరెస్టులు చేయడం జరిగింది. ఇది చాలా నీచమైన చర్య కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా మున్సిపల్ కార్మికులకు రెగ్యులరైజేషన్ చేస్తామని ప్రభుత్వ పథకాలన్నీ వర్తింప చేస్తామని హామీలు ఇవ్వడం జరిగింది. కానీ 14 నెలలుగా కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల కనీస సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవు అందువలన రాష్ట్రంలో ఉన్నటువంటి మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోవాలని రాష్ట్ర సమితి నిర్ణయం మేరకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది విజయవాడ పోలీసులు ధర్నా కార్యక్రమం కు అనుమతి ఇచ్చి కూడా కార్మికులను నాయకులను అరెస్టులు చేయడం నియంత పరిపాలనకు నిదర్శనము ఏఐటియుసి కార్మిక సంఘముగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాము .రాష్ట్రంలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు అప్కాస్ స్థానంలో ప్రైవేట్ ఏజెన్సీలకు అధికారాలు ఇవ్వాలనే ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలి మున్సిపల్, పారిశుధ్య ఇంజినీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. ఆప్కాస్ వర్కర్లకి తల్లికి వందనం వర్తింపు చేయాలి,వయోపరిమితి 62 ఏళ్ళకు పెంచాలి.మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి,కనీస వేతనం 26వేలు అమలు చేయాలి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలుకొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక తెలియజేస్తున్నామని మాదరాజు గంగాధర్ ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తెలిపారు.

# అత్యంత పారదర్శకంగా టిడిపి వార్డు కమిటీల ఎంపిక

**- 26వ వార్డు సమావేశంలో పరిశీలకులు మల్లికార్జున రెడ్డి స్పష్టం**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలో తెలుగుదేశం పార్టీ వార్డు కమిటీల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు మదనపల్లె సంస్థాగత ఎన్నికల పరిశీలకులు మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు.26వ వార్డు సొసైటీ కాలనీ కమిటీల నియామకానికి సంబంధించి మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పరిశీలకులు మల్లికార్జున రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కమిటీల ఎంపిక ప్రక్రియ చేపట్టారు.ఇందులో భాగంగా సొసైటీ కాలనీ టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు మేరకు,సీనియర్ నాయకుల సలహాల మేరకు వార్డులలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి,స్థానిక టిడిపి నాయకుల అభిప్రాయం మేరకు కమిటీలలో చోటు కల్పిస్తామన్నారు.తెలుగుదేశం పార్టీలో నిస్వార్థంగా పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ కోసం నిరంతరం పనిచేసే వారికే ప్రాధాన్యతనివ్వాలని ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.సమన్వయంతో పనిచేసి అన్నివార్డులలో కమిటీలను విజయవంతంగా పూర్తిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రంగస్వామి నాయుడు,రాధమ్మ,నాదెండ్ల అరుణ్ తేజ్,రాటకొండ గగన్,బోయపాటి జస్వంత్,ప్రణీత్ రెడ్డి,కే.శ్రీనివాసులు,కే.ఈశ్వరమ్మ, డి.నిర్మల, బి.రెడ్డమ్మ, ఎం.అరుణ,ఎస్.సర్ తాజ్,పి.కిరణ్,టీ.కవిత తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ దాడులతో బెంబేలెత్తిన ఎరువుల దుకాణాల యజమానులు





**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో మంగళవారం ఉదయం నుండి ఒక్క ఎరువుల దుకాణం కూడా తెరవకుండ ఉండడంతో కొంతమంది రైతులు ఉన్న అన్ని షాపుల వద్దకు తిరిగి దిక్కుతోచక స్థితిలో ఇంటికి పైనమయ్యారు. ఫర్టిలైజర్స్ దుకాణాల్లో ఇంత మోసంగా నకిలీ ఎరువులను అమ్ముతున్నారోనని రైల్వే కోడూరులో చాలామంది రైతులు గుసగుసలాడుతున్నారు. ముఖ్యంగా అధికారులు ఈ విషయాన్ని అత్యంత గోప్యంగా పెట్టి సంబంధిత అధికారులు సాయంకాలం ఐదు గంటల సమయంలో కొన్ని షాపులను మాత్రమే తనిఖీ నిర్వహించినట్లు తెలిసింది. ఏది ఏమైనాప్పటికీ రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న బస్టాండ్ సమీపంలో ఉన్న ఎరువుల దుకాణాల్లో స్టాకు బిల్లులు లేని  రసీదులు తదితర అంశాల కింద  మోసం,నకిలీలుగా సంబంధించినవని రైల్వే కోడూరు మండలానికి చెందిన ఉప్పరపల్లికి చెందిన రైతులు తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఇప్పటికైనా విజిలెన్స్ అధికారులు తప్పక రైల్వేకోడూరు పట్టణంలో ఎటువంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా వెలిసిన ఎరువుల దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు పేర్కొంటున్నారు. ఇందుకు నిదర్శనమే పట్టణంలో ప్రధానమైన ఎరువులు దుకాణాలు మూసి వేయడం ప్రధాన కారణం.

# మీ సమస్య మా పరిష్కారం : సమస్యలపై నేరుగా స్పందన



### తిమ్మాయ్య గారి పల్లెలో ముక్కా రూపానంద రెడ్డి డోర్ టు డోర్ కార్యక్రమం

**చిట్వేల్,మేజర్‌న్యూస్ :** చిట్వేల్ మండలంలోని తిమ్మాయ్య గారి పల్లి పంచాయతీ లో సుపరిపాలనకు “డోర్ టు డోర్” కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ మరియు కడప పట్టణ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలు, అవసరాలు తెలుసుకున్నారు. తాగునీరు, రేషన్, పింఛన్‌లు, విద్యుత్, ఉపాధి సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, వెంటనే అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అలాగే చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఎదుర్కొన్న సమస్యలు, ఇప్పుడు పరిష్కార దిశగా జరుగు తున్న మార్పులపై స్పష్టత నిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని, తమ సమస్యలను నేరుగా పంచుకోవడం జరిగింది. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, “ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా కృషి చేయడమే మా లక్ష్యం అని తెలిపారు.



## విడ్స్ సమస్త ఆధ్వర్యంలో జనసురక్ష కార్య క్రమం

**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** రాయచోటి మండలం సిబ్యాల గ్రామ పంచాయతీ అన్నమరాజు గారి పల్లిలో జన సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో సిబ్యాల బ్రాంచ్ కెనరా బ్యాంకు మేనేజరు రామనాథరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన మరియు సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన ప్రధానమంత్రి జనదన్ యోజన అకౌంట్స్ గురించి చెప్పడం జరిగిందన్నారు. ఈ పథకములో ప్రతి కుటుంబము ఎన్రోల్డ్ కావాలని చెప్పారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకానికి 18 సంవత్సరాల వయసు నుంచి 50 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు 436 రూపాయలు చెల్లించాలి రెండు లక్షల ప్రమాద బీమా రెండు లక్షల సాధారణ భీమా పాక్షిక అంగవైకల్యమునకు లక్ష రూపాయలు అలాగే సురక్ష బీమా యోజనకు 18 సంవత్సరాలు వయసు నుంచి 70 సంవత్సరాలు వయస్సు ఉన్నవారు 20 రూపాయలు చెల్లించాలి 2 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని మేనేజర్ చెప్పడం జరిగింది అదేవిధంగా అటల్




పెన్షన్ యోజన పథకానికి వయస్సును బట్టి ప్రతినెల ప్రీమియం గనుక 60 సంవత్సరాల వయసు వచ్చేంతవరకు కట్టినట్లయితే 60 సంవత్సరాలు తరువాత పెన్షన్ వస్తుందని చెప్పడం జరిగినది విడ్స్ సంస్థ కౌన్సిలర్ వి కవిత మాట్లాడుతూ సైబర్ ఫ్రాడ్స్ మరియు డిజిటల్ లావాదేవీలు గురించి చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజరు రామనాథరెడ్డి డిఆర్‌డిఏ ఏపీఎం శ్రీనివాసులు రెడ్డి కమ్యూనిటీ కోఆర్డినేటర్ శివ నాగయ్య వివో ఏ నారాయణరాజు విడ్స్ కౌన్సిలర్ ఆంజనేయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బ్యాక్ బెంచర్స్ లేని...తరగతి గది



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం,దలవాయిపల్లిఆదర్శప్రాథమిక పాంశాలలో బ్యాక్ బెంచెస్ లేకుండా వలయాకరములోతరగతిగదిని రూపొందిం చి,ఒక వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఉపాధ్యాయుడురమణ మాట్లాడు తూ పేరెంట్స్ స్కూల్ కి వచ్చినపుడు మా పిల్లలను ముందు బెంచీలో ఉంచండి. బ్యాక్ బెంచీలో ఉంచకండి. అక్కడ కూర్చున్న పిల్లలు చదవరు ...అని అంటున్నారు. అందుకే ఇక మా తరగతి గదిలో ర్యాంక్ లతో తేడా లేకుండా ఉపాధ్యాయుని దృష్టిలో అందరూ సమానమే అని చెప్పటానికి..ఇలా వలయకార తరగతి గదినిరూపొందించామనిఅన్నారు. వలయాకారతరగతిగదిలోకూర్చున్నవిద్యార్థులు ఆలోచనచాలాబావుందని మిక్కిలి సంతోషించారు.

## ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు నైపుణ్య విద్యను అలవర్చుకోవాలి



**రాజంపేట, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు నైపుణ్య విద్యను అలవర్చుకోవాలనీ ప్రధానోపాధ్యాయురాలు భారతి పిలుపునిచ్చారు.రాజంపేట మండలం కొత్త బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వరల్డ్ యూత్ స్కిల్ డే సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువు ఉద్యోగంతో పాటు ప్రతి ఒక్కరు తమ సొంత కాలపై తను నిలబడేలా నైపుణ్యం మెరుగుపరుచుకోవాలని కోరారు.కాగా ఇదే వేదికతో పాటూ మన స్కూల్ వరండాలో తినుబండారాలు అమ్ముకునే వృద్ధురాలు అకస్మికంగా మరణించగా, ఆమె భర్త వెంకట సుబ్బయ్య ఆమె జ్ఞాపకార్థం 20 వేల రూపా యలు స్కూల్ కు వితరణ చేసి అందరికి స్ఫూర్తి దాయకంగా నిలిచాడరని ప్రశంసించారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నైపుణ్య విద్య పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ప్రశాంత్ డెమో ద్వారాప్రదర్శించారు.వ్యాసరచన,చిత్రలేఖనం పోటీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పెంచల రావు, ఉపాధ్యాయులు ఓబులేసు,పి.జనార్దన్, బి.శేషగిరి,ఎస్.వి.రామరాజు, ఏ.శివ ప్రసాద్ గౌడ్, యస్.ప్రభాకర్ రావు,యం.చెన్న కేశవులు, పి.విజయ బాస్కర్, శ్రీరాములు, అనిల్ కుమార్, విరాజయ్య,అమరావతి,ప్రణవి, సువర్ణ సుందరి,మధురవాణి,దార్ల శ్రీనివాసులు ఆచారి పాల్గొన్నారు.

## కల్లిపాటుతో వైభవంగా ముగిసిన ఎల్లమ్మ జాతర



**కలికిరి మేజర్‌న్యూస్:** నాలుగు రోజులు పాటు అత్యంత వైభవోపేతంగా జరిగిన కలికిరి గ్రామ దేవత ఎల్లమ్మ జాతర మంగళవారం పార్వేటోత్సవం, కల్లిపాటు తో ఘనంగా ముగించారు. శనివారం ఉదయం నుండి ప్రారంభమైన ఎల్లమ్మ జాతర మంగళవారం ఉదయం పార్వేటోత్సవం, మధ్యాహ్నం అమ్మవారి ఊరేగింపు చేసి భక్తులందరూ పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం ,గుడి ఆవరణలో అమ్మవారినికూర్చుండ బెట్టికథాకాలక్షేపం నిర్వహించి కల్లిపాటు నిర్వహించడం జరిగింది. అనంతరం అమ్మవారికి మంగళహారతి అర్పించి జాతరను ముగించారు.

# సీఎం చంద్రబాబు సంక్షేమ పాలన దేశానికే దిక్సూచి

### – ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా ప్రశంసలు – కురవంకలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** సంక్షేమ పాలన అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశానికే దిక్సూచిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.మంగళవారం కురువంక, పంచాయతీ ఎగువ కురవంక,భువనేశ్వరి నగర్ నందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా స్థానిక టిడిపి నాయకులు బెల్లె రెడ్డి ప్రసాద్,ఎంపిటిసి బెల్లె హారతి,పసుపులేటి వినోద్ కుమార్ ఎమ్మెల్యే జహాకు అపూర్వ స్వాగతం పలికారు.ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు గురించి ప్రజలకు వివరించారు.అలాగే కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు.ముఖ్యంగా రోడ్లు,కాలువలు,తాగునీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలనితెలిపారు.ప్రభుత్వఆస్తులను అన్యాక్రాంతం చేయాలనీ చూస్తే అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతోపాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఆంధ్రుల జీవనాడి పోలవరం,ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాలు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతోందన్నారు.కురవంక పంచాయతీ ప్రజలకు ఇచ్చిన హామీమేరకుత్వరలోనేబ్రిడ్జినిర్మాణపనులు మొదలుపెట్టడం జరుగుతుందన్నారు.అనంతరం కురవంక సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రజల నుండి స్వీకరిస్తున్న అర్జీలను రిజిస్టరులో నమోదు చేశారా లేదా అనే అంశాన్ని





కంప్యూటర్ నందు పరిశీలించడం జరిగింది.అనంతరం కురవంక నందు షేక్ షాహిరాకు రూ.5 లక్షల సీఎం సహాయనిధిచెక్కునుమదనపల్లిశాసనసభ్యులు యం. షాజహాన్‌బాషాపంపిణీచేశారు.ఈకార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, గంగారపు రామ్మూర్తి నాయుడు, యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,బీదం గురునాథ్ యాదవ్, బైగారి భారతి నాయుడు, బైగారి రాజానాయుడు, నాగార్జున బాబు,జంగాల వెంకటరమణ, బోనాసి జాన్ బాబు,రైస్ మిల్ శశి,తమ్మి శెట్టి రామకృష్ణ (బిల్డర్),జేసిబి మధు,జేసిబి వేణు,జివి నాయుడు,నవీన్ చౌదరి,పోతబోలు వెంకటేష్,నయాజ్, మంజునాథ్, విశ్రాంత ఉపాధ్యాయుడు రెడ్డెప్ప,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణితం పట్ల భయాన్ని పోగొట్టాలి

**విద్యార్థులకు ఆసక్తికరంగా అర్థమయ్యేలా బోధించాలి - గణితం క్లబ్ ప్రారంభం సందర్భంగా డీఈవో సుబ్రహ్మణ్యం వెల్లడి**

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గణితం పట్ల విద్యార్థులకు ఉండే భయాలను పోగొట్టడానికి గణితం క్లబ్బులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం సూచించారు. మంగళవారం మధ్యాహ్నం డైట్ అధ్యాపకులు శివ భాస్కర్, కేదార్నాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రామానుజన్ మ్యాథ్స్ క్లబ్ ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగాఆయనమాట్లాడుతూవిద్యార్థులకుమరింత ఆసక్తికరంగా, అర్థమయ్యేలా సరళ పద్ధతిలో బోధించడానికి నూతన విధానాలను గణిత ఉపాధ్యాయులు అనుసరించాల న్నారు. ఇందుకు గణిత ఆటలు,పజిల్స్,క్విజ్‌లువంటివిఎంతోఉపయోగకరంగా ఉంటాయన్నారు.గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ వంటి వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని సమస్య పరిష్కార నైపుణ్యాలు, తార్కిక ఆలోచన, విమర్శనాత్మక ఆలోచన వంటి వాటిని విద్యార్థులలో పెంపొందించాలన్నారు.అనంతరండైట్‌ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ బాబు మాట్లాడుతూ



డైట్ ఒక ప్రయోగశాలగా బోధనాభ్యసనలో వినూత్న విధానాలను రూపొందించడం జరుగుతూ ఉందన్నారు. మెరుగైన ఫలితాల సాధన దిశగా డైట్ అధ్యాపకులు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డైట్‌సీనియర్‌లెక్చరర్‌మడితాటి నరసింహారెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారిజనార్దన్,ప్రధానోపాధ్యాయులురవీంద్రనాథ్‌బాబు, అధ్యాపకులు వెంకట సుబ్బారెడ్డి, వైసీ రెడ్డిప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవం




**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 11వ బెటాలియన్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ హెడ్మాస్టర్ సమీర్ బాష అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ ఈనాటి విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం మాత్రమే కాదు ,వృత్తి నైపుణ్యాలను కూడా పొందాలని , ఆటోమోటివ్ రిటైల్ వంటి ఒకేషనల్ కోర్స్ ద్వారా విద్యార్థులు చిన్న వయసులోనే ప్రాక్టికల్ నాలెడ్జ్, సెల్ఫ్ కాన్ఫిడెన్స్ సంపాదిస్తారు. రాబోవు రోజుల్లో ,(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ),రోబోటిక్, డిజిటల్ టెక్నాలజీ కారణంగా వ్యాపారాలు, ఉద్యోగాలు మారిపోతున్నాయి కాబట్టి ప్రతి విద్యార్థి ఒక నైపుణ్యాన్ని నేర్చుకుని జీవనోపాధిని పటిష్టం చేసుకోవాలి అని అన్నారు. ఉపాధ్యాయులు యూనస్, రవి శంకర్, పోతులూరయ్య మాట్లాడుతూ చైనాలో తల్లిదండ్రులు తమ పిల్లలను మంచి నైపుణ్యాలతో పెంచుతారని, పది సంవత్సరాల వయసు వచ్చేటప్పటికి పిల్లలు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడే విధంగా వాళ్లను తీర్చిదిద్దుతారని తెలిపారు.ఈ సందర్భంగా ఆటోమోటివ్ మరియు రిటైల్ విద్యార్థులు తమ ప్రాజెక్టు మరియు ప్రాక్టికల్ ప్రదర్శనలు చేసి నైపుణ్యాలను చాటి చూపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ టీచర్స్ షేక్ మౌలాలి, హేమంత్, మరియు ఇతర ఉపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి, యూనస్, రవి శంకర్, సిరాజుల్లా, పోతులూరయ్య, నరసింహులు, రమణయ్య రాజమ్మ ,పరమేశ్వరి, సుమతి, సుజాత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లంకాదహనం, పుష్పపల్లకి

**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి గ్రామదేవత శ్రీ ఎల్లమ్మ అమ్మవారి జాతర సందర్భంగా సోమవారం లంక దహన కార్యక్రమం అంగరంగ వైభవోపేతంగా జరిగింది. సోమవారం ఉదయం నుండి సాయంత్రంవరకు అమ్మవారి సర్వదర్శనం జరిగింది. ఈ సందర్భంగా భక్తులంతా అమ్మవారి ని దర్శించుకున్నారు. ఆలయం ఎదురుగా అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం దుర్మార్గం నశించి సన్మార్గం వర్ధిల్లాలని దుష్ట శిక్షణ, శిష్టరక్షణ కొరకు అమ్మవారు దుష్టులను శిక్షించే విధంగా లంక దహనం నిర్వహించారు. తదుపరి పుష్ప పల్లకిలో అమ్మవారిని కలికిరి పుర వీధుల్లో ఊరేగించారు. ఈ ఊరేగింపులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. పోలీసులు తమ బలగాలతో భద్రతను ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం ఫార్వేట్ ఉత్సవము, కల్లిపాటు తో అమ్మవారి జాతరను వైభవంగా ముగిస్తారు. ఈ కార్యక్రమానికి జిల్లా లోని అన్ని ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.




# ఇంఛార్జి మంత్రి పర్యటనకు హాజరైన శ్రీ రామ్ చినబాబు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గంలో సోమవారం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా ఇన్చార్జి మంత్రి,ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.టిడిపి తంబళ్లపల్లె నియోజకవర్గం ఇంచార్జీ జయచంద్ర రెడ్డి,పరిశీలకులు మల్లికార్జున నాయుడుతో కలిసి పలు శంకుస్థాపన కార్యక్రమాల్లో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పాల్గొన్నారు.ఆయన వెంట పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామి నాయుడు,రాజంపేట పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ టీడీపీ నాయకులు మార్పురి వరుణ్,మదనపల్లి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్,తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి,పూసా మోహన్ రెడ్డి,బైగారి శశి తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ జిల్లా టిడిపి అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజులు అన్నమయ్య జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.ముఖ్యంగా మదనపల్లి,తంబళ్లపల్లి నియోజకవర్గం అభివృద్ధికి పూర్తిసహకారం అందిస్తున్నారని తెలియజేశారు.ఈ నియోజకవర్గాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక నిధులు కేటాయిస్తుండడం హర్షణీయమన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్ బాబులు సైతం అన్నమయ్య జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు.ఇన్చార్జి మంత్రి పర్యటన దిగ్విజయంగా ముగిసిందని,మున్ముందు పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవితంలో రాణించడానికి విద్య ఓ గొప్ప ఆయుధం

**- శ్రీకరి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ విష్ణు చరణ్,డాక్టర్ సింధూరాణి**

**- చైతన్య సంస్థకు రూ.5 వేలు విలువ చేసే సరుకులు వితరణ**




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జీవితంలో ఎదగడానికి విద్యకు మించిన ఆయుధం లేదని శ్రీకరి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ విష్ణు చరణ్,డాక్టర్ సింధూరాణిలు పేర్కొన్నారు. మంగళవారం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను సందర్శించి డాక్టర్ విష్ణు చరణ్ పుట్టిన రోజు సందర్భంగా పిల్లల కోసం రూ.5 వేలు విలువ చేసే కిరాణా సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ విష్ణుచరణ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు విద్యకు మించిన ఆయుధం లేదన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్, అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జీవిఎస్ బాబు,జనరల్ సెక్రటరీ కవిత రాణిలు డాక్టర్ విష్ణుచరణ్, డాక్టర్ సింధూరాణిలను శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది ఆనంద వృద్ధాశ్రమం వృద్ధులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ శీతల గంగమ్మ అమ్మవారి జాతర



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీ పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ శీతలగంగమ్మఅమ్మవారి22వజాతర మహోత్సవంబుధ,గురువారాలలోఅత్యంత వైభవంగా నిర్వహి స్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఎన్నడూ లేని విధంగా ఈసారిఅమ్మవారిజాతర నిర్వహిస్తున్నా మని, గ్రామ శక్తి జగజ్జనని శ్రీ శీతల గంగమ్మ మహిమాన్విత గలతల్లి కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిఅనిబుధగురువారాలలోఅన్ని జిల్లాల నుండి భక్తులు వస్తారని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీళ్ళు, భోజన సదుపా యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గురువారం మధ్యాహ్నం 5గంటల నుండిఅమ్మవారిశోభాయాత్ర కొనసాగుతుందనిఈకార్యక్రమానికిపలువురు రాజకీయ నాయకులు హాజరవుతారని తెలిపారు.

# ఉపాధ్యాయులకు ఘన స్వాగతం...

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలానికి బదిలీపై విచ్చేసిన నూతన ఉపాధ్యాయులకు మండల స్టేట్ టీచర్స్ యూనియన్ నాయకులు మంగళవారం ఘన స్వాగతం పలికారు దేవులచెరువు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన రామా,పాటు రామంజులు, రఫీ, రాజారెడ్డి , ఖాదర్ వలి, గంగాద్రి, ఇంతియాజ్ లకు ములకలచెరువు మండల శాఖ తరపున సాదరంగా ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను ఎస్టియు మండల శాఖ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అమరనాథ్ రెడ్డి , కృష్ణా రెడ్డి, శ్రీరాములు, శ్రీనివాసులు రెడ్డి, రాజారెడ్డి, సుబ్బరాయప్ప , ఉమ్మడి వెంకట్రామణ, రెడ్డెప్ప, సుధాకర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. మండల విద్యాభివృద్ధికి నూతన ఉపాధ్యాయుల సేవలు మరింత దోహదపడతాయని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.



# బెంగుళూరు బస్టాండులో ప్రజల అవస్థలు అధికారులకు కనబడలేదా..!

- అధికారుల నిర్లక్ష్యంతో వ్యాపారులకు తీవ్రనష్టం - మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అధికారుల తీరుతో బెంగుళూరు బస్టాండులోని వ్యాపారులకు తీవ్రనష్టం వాటిల్లడమే కాకుండా,ప్రజలు అవస్థలు పడుతున్నారని వైయస్ఆర్సీపీ మదనపల్లి నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆరోపించారు.మంగళవారం వైసిపి నాయకులతో కలిసి బెంగళూరు బస్టాండులో అసం పూర్తిగా నిలిచిన డ్రెయినేజీ నిర్మాణం,రోడ్డు పనులను నిస్సార్ అహమ్మద్ పరిశీలించారు.పట్టణంలోని బెంగుళూరు బస్టాండు నిరంతరాయంగా రద్దీగా ప్రదేశం ,మదనపల్లె పట్టణానికి హృదయం లాంటి చోట అసం పూర్తిగా డ్రైనేజీ వ్యవస్థ వదిలేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.డ్రైనేజీ నీటితో బెంగుళూరు బస్టాండులో వ్యాపారులు పడుతున్న ఇబ్బందులను వైసిపి నాయకులు, వ్యాపారులు,స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించడం జరిగింది.నిత్యం రద్దీగా ఉండే బెంగుళూరు బస్టాండు సెంటర్లో వాహనాలు పార్కింగ్ చేసి,బస్సులు,లగేజి వాహనాలు,వెళ్ళలేని విధంగా తయారు చేయడాన్ని స్వయంగా చూసి ముందు చూపులేని సంబంధిత అధికారుల తీరుపైన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒకటిన్నర నెలగా పూలవ్యా పారం లేక డ్రెయినేజీ నీరు,దుర్గంధం మధ్య వుండలేక ఖాళీ చేసి ఇబ్బందులు పడుతున్న వ్యాపారులతో మాట్లాడటం జరిగింది.డ్రైనేజీ నీరు మొత్తం పూల అంగళ్ల కిందకు వదిలివేయడం గమనించి వారికి అండగావుంటామనిహామీఇచ్చారు. పట్టణానికి హృదయం లాంటి బెంగుళూరు బస్టాండు వద్ద ఇలా అసంపూర్తిగా పనులు నిలిపివేయడాన్ని తప్పు పట్టారు. అధికారులు అనాలో చితంగా వ్యవహరిస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పవని అన్నారు.బెంగుళూరు బస్టాండు నుండి వివిధ ప్రాంతాలకు బస్సులు వెళ్ళడం,పూల వ్యాపా రులు,ఫ్రూట్ వ్యాపారులు ఎక్కువగా వుంటారని తెలిపారు. అప్పారావు తోట,అప్పారావు వీది,బడేమకాన్ ప్రాంతాలకు వెళ్ళే రోడ్డు ఇలా అసంపూర్తిగా వదిలేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వివరించారు.వర్షం వస్తే ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం వుందని, ఒకటి న్నర నెలగాప్రజలుపడు తున్న ఇబ్బందులువర్ణణాతీత మన్నారు. గతంలో వర్షం పడితే నీరు నిలిచిపోయేది,కానీ ప్రస్తుతం రోడ్డు నిర్మాణం చేసినా ఎమీ ఉపయోగమని ప్రశ్నించారు. మొదటి డ్రెయినేజీ నిర్మాణం చేసి నీరు నిలువలేకుండా చేయాలనిసూచించారు.ఇప్పటికైనా అధికా రులుడ్రెయినేజీ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండాచేయా లని కోరారు.కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్మన్ నూర్ అజాం,మజ్జిగకేశవయాదవ్,చిప్పిలిమల్లికార్జునరెడ్డి, శారదా రెడ్డి,నాగమణి పెద్దసంఖ్యలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామి అమ్మవార్లకు అభిషేకము పరమశివునికి రుద్రాభిషేకం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఆషాడమాసం పంచమి మంగళవారం రోజున సుబ్రహ్మణ్య స్వామిఅమ్మవార్లకుఅభిషేకము పరమశివునికిరుద్రాభిషేకంఘనంగానిర్వహించ బడినవి విశేషపూజలునిర్వహించడంజరిగినది .అంతే కాకుండా ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులుపాల్గొనివారిభక్తి చాటుకున్నారు.

## విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరిస్తాం: తహసిల్దార్ పుల్లారెడ్డి

**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షులు మల్లు సుబ్బ నరసారెడ్డి మండల తహసిల్దార్ కార్యాలయం నందు ఈరోజు తహశీల్దార్ పుల్లారెడ్డిని కలిసి విభిన్న ప్రతిభావంతుల ఇంటి పట్టాల సమస్యలపై చర్చించడంజరిగింది. అందుకు తహశీల్దారు పుల్లారెడ్డి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు ఇంటి పట్టాల విషయంలో మావంతు సహాయ సహకారములు ఖచ్చితంగా అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. సంఘ అధ్యక్షులు సుబ్బనరసారెడ్డి మాట్లాడుతూ మా యొక్క సమస్యలను తహశీల్దార్ పరిశీలించిపరిష్కరిస్తానని,భవిష్యత్తులో విభిన్న ప్రతిభావంతులకు మావంతు సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తహశీల్దార్ తెలపడం జరిగింది. వారికి మా యొక్క సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతాభినందనలుతెలియజేస్తున్నామని సంఘ అధ్యక్షులు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు వాహిద్ పాల్గొన్నారు.



# రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలో రైతు సంఘం జిల్లా నూతన కమిటీ ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి రాయచోటి ఏరియా అధ్యక్షులు హరినాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు నూతన కమిటీ సమావేశం వేశారు ఈ కమిటీకి అధ్యక్షులుగా నవీన్ కుమార్ రెడ్డి గౌరవ అధ్యక్షులుగా చెన్నూరి అన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా షబ్బీర్ భాష, ఉపాధ్యక్షుడుగా సయ్యద్ అన్వర్,సహాయ కార్యదర్శిగా నాగయ్య కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల గురించి వారితో తెలియజేశారు అన్నమయ్య జిల్లా అన్ని జిల్లాల కంటే కూడా ఎనుకుబడిన జిల్లా ఏదన్నా ఉన్నదా అంటే ఒక అన్నమయ్య జిల్లా అని చెప్పుకోవలసిన విషయం ఉంది దాదాపుగా రవి సీజన్లో పెట్టిన పంటలు ప్రతి ఒక్క పంట కూడా దిగుబడి రాక ఆర్థిక ఇబ్బందుల వలన తగిన గిట్టుబాటు ధర లేక ఘోరంగా విఫలం అయ్యారు రైతులుమనంరైతుసంఘంగాకూటమిప్రభుత్వానికి ఒకటే తెలియజేస్తున్నాం ఖరీఫ్ సీజను కూడా దాదాపుగా రెండు నెలలు అయింది ఇంతవరకు ఈ జిల్లాలో ఎక్కడెకనే వర్షం పడడం లేదు అరకురా వడ్లు తీసుకుపోయి వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రరీఫ్ సీజన్ కూడా ఇబ్బంది పడే అవకాశం ఎక్కువగా ఉంది ఇప్పటికైనా రైతులకు ఏసహాయసహారాలుఅందించాలనిప్రభుత్వంఆలోచించాల్సిన విషయం ఎంతైనా ఉంది అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ఈ నెలలో రైతు అకౌంట్లకుజమచేసి నష్టపోయిన ప్రతి ఒక్క పంటకు కూడా నష్టపరిహారంఅందజేసిఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ 90%తో విత్తనాలు కానీ ఎరువులుకానీమందులుకానీప్రతిఒక్కటికూడారైతులకు అందే విధంగా ప్రభుత్వంసహాయసహాకారాలు అందించాలని మేము రైతు సంఘంగా కూటమి ప్రభుత్వానికి మరొకసారి తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.

## వైఎస్సార్సీపీలో క్రమశిక్షణ కలిగిన నేత కొత్తపల్లె మహేష్ బాబు

- నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ప్రశంస





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలం,కొత్తపల్లి పంచాయతీకి చెందిన వైఎస్ఆర్సిపి మండల ప్రధాన కార్యదర్శి మహేష్ బాబు నిత్యకృషివలుడని వైకాపా ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.మహేష్ బాబు జన్మదిన వేడుకలు స్థానిక మదనపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మంగళవారం నిస్సార్ అహమ్మద్ సమక్షంలో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు.అలాగే పార్టీ ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ నాయకుడు మహేష్ బాబుకు శాలువ, పూల మొక్కను అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ప్రజా జీవితంలో ఉన్నప్పుడు వివాదాలకు దూరంగా,సమాజ శ్రేయస్సు కోసం సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందాలన్నారు.పార్టీ కార్యక్రమాల్లో నిరంతరం పాల్గొంటూ వైకాపా బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు.ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం మహేష్ బాబు మాట్లాడుతూ నా పుట్టినరోజు వేడుకలు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు.పార్టీ కుటుంబ సభ్యులందరి మధ్య జన్మదిన వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందని,పేదలకు అన్నదానం చేయడం మరింత సంతృప్తినిచ్చిందన్నారు. అదేవిధంగా కొత్తపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు,విద్యాసామాగ్రిని పంపిణి చేశారుఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వర్ నాయక్,పాల్ చంద్ర శేఖర్,ఆంజనేయులు,బీరంగి రేవతి,శారదా రెడ్డి,మల్లికార్జున రెడ్డి,యువనాయకుడు పవన్ తేజ,ఆంజనేయులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టినరోజు వేడుకలు

– రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ.వెలుగు సంస్థల్లో అన్నదానం – హాజరైన జోనల్ ప్రెసిడెంట్ వినోద్ బాబు




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఎపిఎస్ఆర్టీసీ ఎన్ఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు జోనల్ ప్రెసిడెంట్ వినోద్ బాబు ఆధ్వర్యంలో మదనపల్లి 1,2 డిపో నాయకులతో కలసి ఘనంగా నిర్వహించారు.మంగళవారం స్థానిక మదనపల్లి జిల్లా ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రి నందు రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణి చేశారు.అదేవిధంగా ఆర్టీసీ బస్టాండులో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వెలుగు ప్రత్యేక సంస్థలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి రీజినల్ సెక్రటరీ పియస్ఎం రాజు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై.యస్. రాములు,వై.యస్.వాసులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.ఆర్.బి నాయక్,నాయకులు రెడ్డి బాషా,రమణ,పీవి రమణ,మునికృష్ణ,అది నారాయణతోపాటు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా వినోద్ బాబు మాట్లాడుతూ కార్మికుల ఆశా జ్యోతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావుకు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మరెన్నో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని శ్రీవారి ఆశీస్సులు ఆయనకు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంక రించాలని కార్మికుల పక్షపాతిగా అందరి ఆదరాభిమానాలు చూరగొనాలని పేర్కొన్నారు.కార్మికులు హక్కుల సాధనలో ఆయన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

– అధికారులకు నందిశెట్టివీధివాసుల విజ్ఞప్తి



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని నందిశెట్టి వీధి చర్చి వద్ద ప్రధానవీధి రోడ్డు లేకుండా మట్టితోలి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న ఇంటి యజమానులపై చర్యలు తీసుకోవాలని నందిశెట్టి వీధి ప్రజలు అధికారులను కోరారు.ఈ సందర్భంగా మంగళవారం పలువురు మాట్లాడుతూ వీధి రోడ్డులో మట్టి తోలడంతో రోడ్డు సౌకర్యం లేక ఇతరుల జాగాలో ఉన్న పశువులు పాక గుండా రాకపోకలు సాగిస్తున్నామని నందిశెట్టి వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.నగర పంచాయతీ అధికారులు ఇంటి నిర్మాణాలు నిర్మించిన చోట,మట్టిని తోలి రోడ్డును కప్పివేసి మట్టితో చదును చేసుకొని,వారికి సంబంధించిన ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకుంటూ రోడ్డే కనపడకుండా చేశారని ఆరోపించారు.అసలే వెడల్పు తక్కువైనా రోడ్డుల నందు ఇలా మట్టి తోలి ఇబ్బందులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. నందిశెట్టివీధి రోడ్డు కనపడడం లేదని,రోడ్డు చూపించమని మున్సిపల్ అధికారులను స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇంటి పన్నులు,వాటర్ ట్యాక్స్‌మాత్రం వచ్చే అధికారులు కనీసం రోడ్డు సౌకర్యం లేని ఇబ్బంది పడుతున్నప్రజలు పట్టించుకోరా అని వారు వాపోతున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం

ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి




**సిద్ధవటం మేజర్ న్యూస్ :** సిద్ధవటం మండలంలోని పంట పొలాల్లో ఆయిల్ ఫామ్ సాగు పంటలకు అనుకూలంగా ఉంటుందని ఉద్యాన అదికారి, జయ భరత్ రెడ్డి పేర్కొన్నారు మండలంలోని బాకరాపేట రైతు సేవా కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ సంప్రదాయ పంటల సాగులో విసిగిపోయిన రైతులు వాణిజ్య పంటలపై దృష్టి పెట్టాలని రైతులకు తెలిపారు జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఆయిల్ ఫామ్ పంటలు సాగు కొరకు శ్రీకారం చుట్టామని మొదటగా బద్వేల్ డివిజన్ లోని సిద్దవటం, మండలం 18 గ్రామపంచాయతీలో ఆయిల్ ఫామ్ పంటలు సాగు కొరకు 125, ఎకరాలు ఆయిల్ పంటలు సాగు కొరకు పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించామని రైతుకు పెట్టుబడి తక్కువతో అధిక లాభాలు అందించే పంటను సాగు కొరకు రైతులు ముందుకు రావాలని తెలిపారు. ఈ సాగుతో ఆశించిన దిగుబడితోపాటు చక్కటి లాభాలు ఉంటాయని రైతుకు కష్టం తక్కువ ఫలితం ఎక్కువగా ఉంటుందని రైతులకు ఆయిల్ ఫామ్ పంటలు సాగు కోరకై అవగాహన కల్పించారు అనంతరం రియా ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తుందని ఒక హెక్టారుకు నాలుగు సంవత్సరాలగాను 71 వేల రూపాయలు రాయితీ రూపంలో రైతులకు అందుతుందనివారు తెలిపారు ఈ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాలకు పంట చేతికి అందుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హార్టికల్చర్,, రైతు సేవ కేంద్రం సిబ్బంది గ్రామ ఉపసర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి, సందీప్, పెద్దపల్లి గ్రామపంచాయతీ ఉద్యాన అధికారిని ప్రియదర్శిని, ధర్మసేనారెడ్డి ,తదితర రైతులు పాల్గొన్నారు



## సిద్ధవటం కోటలో విద్యార్థుల సందడి



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్దోటం గ్రామంలోని పురావస్తు శాఖ కోటలోసోమవారం కడప నగరానికి చెందిన పబ్లిక్ స్కూల్ ప్రైవేటు విద్యాసంస్థ చెందిన 150 మంది విద్యార్థులు సిద్ధవటం కోటను తిలకించారు ఈ సందర్భంగా మంగళవారం పబ్లిక్‌స్కూల్,కోఆర్డినేటర్ అనిత మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు విహారయాత్రలో భాగంగా సిద్ధవటం కోటలోని పురాతనమైన కోనేరు,రాణిమండపంకామాక్షిదేవి ఆలయం, రెండు మండపాలు, మసీదు, ముఖద్వారం వంటి పురాతనమైన కట్టడాలను విద్యార్థులు తిలకించి వాటి యొక్క విశిష్టత పై విద్యార్థులకు తెలిపామని పురావస్తు శాఖ అధికారులుస్పందించిపర్యాటకులకుకోటలోనే భోజనం తినేటట్లు వసతులు ఏర్పాటు చేయాలని కోఆర్డినేటర్‌అనితతెలిపారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రేమ విఫలంతో ఆత్మహత్య చేసుకున్న యువకుడు



**రాజంపేట క్రైమ్ ,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట మన్నూరులో సోమవారం తెల్లవారుజామున ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు అతని బంధువులు తెలిపారు. మృతుడు మోటర్ మెకానిక్ బాద్షా బాల్చా జయపాల్ నాయక్ (19) మృతి గా గుర్తించారు.అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం వెంకటపల్లి తాండాకు చెందిన వ్యక్తి అని పోలీసులు తెలిపారు.ప్రేమించిన యువతి ఫోన్లో మాట్లాడకపోవడంతో కలత చెంది ఆత్మ హత్యకు పాల్పడినట్టు తెలిపిన కుటుంబ సభ్యులు.కేసు నమోదు చేసి మన్నూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కూటమి ప్రభుత్వంలో ఆడ బిడ్డకు రక్షణ ఎక్కడ?



**పుల్లంపేట,మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో ఆడ బిడ్డకు రక్షణ లేకుండా పోయిందని రైల్వే కోడూరు వైసీపీ పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షులు మూరి శంకర్ రెడ్డి తెలియజేశారు. కూటమి ప్రభుత్వము వచ్చిన తర్వాత రాష్ట్రంలో నాలుగు ప్రక్కల మైనర్ బాలికల మీద మరియు నాలుగు నెలలు నాలుగు సంవత్సరాలు పిల్లల పైన ఘోరమైన అఘాయిత్యాలు జరుగుచున్నవి అని, ఆడబిడ్డను కన్న ప్రతి తండ్రికి ఈ బాధలు తప్పడం లేదనీ, కావున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఇలాంటి ఘటన జరిగిన వెంటనే నేరము చేసిన వ్యక్తిని గుర్తించి ఎన్కౌంటర్ చేయడం జరిగినదనీ, ఇదే విధంగా రాష్ట్రంలో నాలుగు మూలలనాలుగుఎన్కౌంటర్లుజరిగితే ఆడబిడ్డలను కన్నా ప్రతి తల్లిదండ్రులు మనశ్శాంతిగా ఉంటారని, రాష్ట్ర మంత్రి వంగలపూడి అనితకి , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుడిప్యూటీచీఫ్‌మినిస్టర్ పవన్ కళ్యాణ్ ఆడబిడ్డలకు ఎంతో నమ్మకముగా మాట ఇచ్చారని,ఆడబిడ్డలని పొట్టన పెట్టుకుంటున్న వ్యక్తులుఎంతటి వారినైనా శిక్షించిన ఇలాంటి కేసులలో కఠినమైన నిర్ణయాలు తీసుకున్నచో రాష్ట్రము మొత్తము మీద రెండు పర్సెంట్ వ్యతిరేకిచ్చిన 98 శాతం ప్రజలు హర్షాతిరేఖలు తెలు పుతారని ఆయన తెలిపారు.

# వైభవంగా ముగిసిన తాళ్ళపాక బ్రహ్మోత్సవాలు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యులు స్వయంగా అర్చించి, పూజించిన శ్రీ సిద్దేశ్వర స్వామి శ్రీ చెన్నకేశవ స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం సాయంత్రం వైభవంగా నిర్వహించిన పుష్పయాగంతో ముగిశాయి. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మప్రచార పరిషత్తు, అన్నమాచార్య ప్రాజెక్టులు సంయుక్తంగా పది రోజుల పాటు ఈ ఉత్సవాలను నిర్వహించాయి. ప్రతిరోజు ఉదయం సాయంకాలం వేళల్లో వివిధ రకాల వాహన సేవలు, ఆర్జిత కల్యాణోత్సవం,రథోత్సవం,చక్రస్నానం,ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, అన్నమయ్య సంకీర్తనలు, హరి కథలు, భజనలు, కోలాటాలతో తాళ్లపాక మాడవీధులు శోభాయ మానంగా భక్తులకు కనువిందు చేశాయి. ఇందులో భాగంగా ప్రతిరోజు ఉమ్మడి కడప జిల్లాకుచెందినకోలాట బృందాలు, ఉపన్యాసకులచే కార్యక్రమాలను నిర్వహించారు. డా.చింతకుంట శివారెడ్డి,దామోదరమ్మ,నారాయణరెడ్డి, గంగనపల్లె వెంకటరమణ, స్రవంతి, డా.పి.నీలవేణి, డా.ఎ. చంద్రశేఖరరెడ్డి,రాజారెడ్డి,జయలక్ష్మి, రామమోహన్ తదితర ప్రవచనకారులచే ఆధ్యాత్మిక ప్రవచనాలు, గంగావతి, సుభాషిణి, భారతి, లక్ష్మిదేవి, శివమ్మ, అంజలి,కృష్ణార్జున,శ్రీదేవి,వెంకటేశ్వర్లు, శంకరమ్మ, విజయ్ కుమార్, ఈశ్వరమ్మ, గంగాదేవి, ముని సాయి, సరస్వతి, శశికళ తదితర కళాకారుల బృందాలచే కోలాటం, అన్నమాచార్య సంకీర్త గానామృతం, సంప్రదాయ నృత్యాలు వాహనసేవల్లో భాగంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తి.తి.దే. అన్ని ఏర్పాట్లను చేయడంతోపాటు, హిందూ ధర్మప్రచార పరిషత్తు ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు బ్రహ్మోత్సవాలకుమరింత శోభను తీసుకొచ్చాయి.







# అన్నమయ్య జిల్లా ఎస్పీ కేసు నమోదుకై చర్యలు తీసుకోవాలి

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్‌కు భారతీయ అంబేడ్కర్ సేన బృందం కలిసి బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు ఫిర్యాదు



**కలకడ మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి భీమవరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి హాజరైన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్‌కి భారతీయ అంబేడ్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భారతీయ అంబేడ్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ మదనపల్లి బుద్ధుని కొండలో విగ్రహం ధ్వంసం చేసిన ఘటనలో నిందితుల పైన చర్యలు తీసుకోకుండా ప్రజా ఉద్యమకారులపై అక్రమ కేసులు కట్టించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని, అదేవిధంగా ప్రజా సంఘ నాయకులపై కట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. అనంతరం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ స్పందించి ఆగస్టు నెలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికారులతో తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో జరిగే సమీక్షా సమావేశాలకు హాజరవుతారని సమావేశాల అనంతరం మదనపల్లె బుద్ధుని కొండ సందర్శిస్తానని త్వరలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై రాష్ట్ర డిజిపి మరియు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి విచారణ నిమిత్తం ఆదేశాలు జారీ చేస్తారని తెలిపారు బుద్ధుడి విగ్రహం ధ్వంసం చేసిన ఉన్మాదులపై చట్టపరమైన తగు చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేస్తానని అన్నారని ఈ సందర్భంగా పాలకుంట శ్రీనివాసులు తెలిపారు.

# అత్యంత పారదర్శకంగా టిడిపి వార్డు కమిటీల ఎంపిక

– 26వ వార్డు సమావేశంలో పరిశీలకులు మల్లికార్జున రెడ్డి స్పష్టం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలో తెలుగుదేశం పార్టీ వార్డు కమిటీల ఎంపిక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహి స్తు న్నట్లు మదనపల్లె సంస్థాగత ఎన్నికల పరిశీలకులు మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. 26వ వార్డు సొసైటీ కాలనీ కమిటీల నియామకానికి సంబంధించి మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి పరిశీలకులు మల్లికార్జున రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కమిటీల ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా సొసైటీ కాలనీ టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు మేరకు,సీనియర్ నాయకుల సలహాల మేరకు వార్డులలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని గుర్తించి,స్థానిక టిడిపి నాయకుల అభిప్రాయం మేరకు కమిటీలలో చోటు కల్పిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీలో నిస్వార్థంగా పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపార్టీకోసం



నిరంతరం పనిచేసే వారికే ప్రాధాన్యత నివ్వాలని ఆదేశాలుజారీచేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. సమన్వయంతో పనిచేసి అన్నివార్డులలో కమిటీలను విజయ వంతంగా పూర్తిచేస్తామని ఆయనస్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోరంగస్వామినాయుడు, రాధమ్మ,నాదెండ్ల అరుణ్ తేజ్,రాటకొండ గగన్, బోయపాటి జస్వంత్ ,ప్రణీత్‌రెడ్డి,ే.క.శ్రీనివాసులు ,కే.ఈశ్వరమ్మ, డి.నిర్మల, బి.రెడ్డమ్మ, ఎం. అరుణ,ఎస్.సర్ తాజ్,పి.కిరణ్,టీ.కవిత పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

**పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ :** పెద్దమండ్యం మండలంలోని దిగవపల్లి పంచాయతీలోఈనెల 10వ తేదీన ఎల్లమ్మ హత్యజరిగిన విషయం విధితమే.. ములకలచెరువు సిఐ లక్ష్మన్న కథనం మేరకు మండలంలోని దిగవపల్లి పంచాయతీలో ఎల్లమ్మను ఆమె కోడలు భాగ్యమ్మ మనవడు నాగేంద్ర నాయుడు(19) రాళ్లతో కొట్టి హత్య చేసినట్లు కేసు నమోదు చేశామని అప్పటి నుంచి నిందితులు పరారీలో ఉండడంతో మంగళవారం నిందితులను బంద్రేవు బస్టాండ్ సమీపంలో అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి మదనపల్లి సబ్ జైలుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

# పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ సంస్థాగత గత ఎన్నికలు

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా భాగంగా రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మరియు,కడపజిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానందరెడ్డి, మరియు త్రీమెన్ కమిటీ అబ్జర్వర్లు చైతన్య కృష్ణ ,రాజా నాయుడు, రైల్వే కోడూరు నియోజకవర్గ అబ్జర్వర్ హేమాంబరధరరావు, మండల అబ్జర్వర్ మందపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని క్లస్టర్, యూనిట్, గ్రామ కమిటీలతో, సమాచార నివేదికను తీసుకొని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలను కలుసుకొని ఒక నివేదికను తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి పంపారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664